# నవ తరంగాలు

నిజం కోసం నిరంతర యుద్ధం

దిన పత్రిక

WWW.NAVATARANGALU.COM

గురువారం 9 -09-2021 ఎడిటర్ : బండి మొగిలి సంపుటి: 1 సంచిక : 4 పేజీలు : 8 వెల : 5




## తీన్మార్ మల్లన్న ఇంటికి వెళ్ళిన డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

రాష్ట్ర ప్రభుత్వం తీన్మార్ మల్లన్నను అక్రమంగా అక్రమ కేసులతో అరెస్ట్ చేసి, జైల్లో పెట్టడం ప్రజాస్వామిక మని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.హైదరాబాదులోని తీన్మార్ మల్లన్న కుటుంబాన్ని పరామర్శించారు.పోలీసులు మల్లన్నను అరెస్టు చేసిన తీరుపై కుటుంబసభ్యులతో వివరించారు.మల్లన్న తల్లి తన కొడుకు అరెస్టుపై కన్నీటి పర్యంతమైంది.కూర్చోలేని, నడవలేక అచేతనలో పడి ఉన్న మల్లన్న కూతురు ఆరోగ్య స్థితి చూసి భావోద్వేగానికి గురయ్యారు.ఇంట్లో ఇన్ని బాధలున్నా సమాజం కోసం మల్లన్న చేస్తున్న పోరాటంపై మీడియాతో మాట్లాడుతూ అధికారాన్ని అడ్డం పెట్టుకుని కేసీఆర్ చేస్తున్న నిర్వాకాలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాయని మండిపడ్డారు.



## కల్వకుంట్ల కుటుంబమే పెద్ద సమస్య

**పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి**

**నవ తరంగాలు, హైదరాబాద్:** సీఎం కేసీఆర్ కుటుంబంపై టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణో కల్వకుంట్ల కుటుంబమే పెద్ద సమస్య అని దుయ్యబట్టారు.సీఎం కేసీఆర్,మంత్రి కేటీఆర్ మతిస్థిమితం కోల్పోయినట్లు కనబడుతున్నారని ఎద్దేవాచేశారు.

## భాష విషయంలో కేసీఆర్ నా గురువు

**బండి సంజయ్**

నవ తరంగాలు, హైదరాబాద్: కేసీఆర్ కెప్టెన్ అయితే ఒవైసీ వైస్ కెప్టెన్.... కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎక్స్‌ట్రా ప్లేయర్స్ అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ విమర్శించారు. బుధవారం ప్రజా సంగ్రామ యాత్రలో ప్రభుత్వంలో కొందరు గ్లామర్ కాపాడుకోవడానికి డ్రగ్స్ వాడుతున్నారని పేర్కొన్నారు. తాము అధికారంలోకి రాగానే వారికి రక్త పరీక్షలు నిర్వహిస్తామన్నారు.భాష విషయంలో నా గురువు కేసీఆరే అన్నారు.





# బీసీ బంద్ ఇవ్వకపోతే తిరగుబాటు తప్పదు..!

**జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య హెచ్చరిక...!**

**నవ తరంగాలు, హైదరాబాద్** తెలంగాణ రాష్ట్రములోని అన్ని నియోజకవర్గాల్లో బీసీ బంద్ కార్యక్రమం చేపట్టి ప్రతి కుటుంబానికి పది లక్షల రూపాయలను ఇవ్వాలని జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య తెలంగాణ ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. బుధవారం నాడు హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ దగ్గర బీసీల సమర శంఖారావం కార్యక్రమంలో ఆర్,కృష్ణయ్య మాట్లాడుతూ దేశంలోనే మెజారిటీ గా ఉన్న బీసీ కులాలకు రాజకీయ అధికారం అందకుండా అగ్రవర్ణ పార్టీలు ఇన్ని ఏళ్లుగా కుట్రలు చేస్తున్నారని ఇకనుండి మీ కుట్రలు సాగవని అన్నారు బీసీల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రభుత్వాలను ఎక్క డికక్కడ నిలదీయాల్సిన పరి zస్థితులు వస్తాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి బీసీ కుటుంబానికి 10 లక్షల రూపాయలను బీసీ బంద్ పథకం కింద ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో బీసీ లందరు ఓట్లను అధికార పార్టీకి వేయద్దని పిలుపునిచ్చారు. అంతే కాకుండా తెలంగాణ విద్యార్థిని విద్యార్థులకు పీజరి యంబర్స్ మెంట్ కింద ఇప్పటి వరకు 4వేల కోట్ల రూపా యల మేర పెండింగులో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేసి బీసీ విద్యార్థులను ఆదుకోవాలని కోరారు తెలంగాణ లోని విద్యార్థులు కొట్లాడి తెచుకొన్న రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆయన వాపోయారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన కొడుకు మంత్రి కేటీఆర్ పోటీ పడి లక్షల ఉద్యోగాలు ఇచ్చామని గొప్పలు చెప్పుకోవడమే పనిగా పెట్టుకొని తెలంగాణ యువతను మోసం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ఎంబీసీ కార్పొ రేషన్ కు బడ్జెట్ లో ఒక వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించిన ప్రభుత్వం ఒక రూపా యి కూడా విడుదల చేయ లేదని మండిపడ్డారు డిగ్రీలు, పీజీలు, చదివిన విద్యార్థులు

వివరాలు2లో



అభివృద్ధిలో భాగస్వామిగా...

3



కష్టం చేసి కూడబెట్టుకొన్నా డబ్బులు ఇవ్వమన్నా పాపానికి ఒక నిండు ప్రాణం అగ్నికి ఆహుతి ఐయ్యింది రాజు మృతితో కుటుంబం రోడ్డున పడితే...! కమిషన్ కోసం కక్కుర్తి పడ్డ జంట జైలు పాలు ఐయ్యింది..!ఈపాపం ఎవ్వరిది. ? మృతుని కుటుంభ పరిస్థితి ఏమిటి. ? ఈ ఘాతుకానికి ఎవరు బాధ్యత వహించాలి. ? కమిషన్ ఏజెంట్ వహిస్తారా...! లేక చిట్ పండ్ యాజమాన్యం బాధ్యత వహిస్తుందా...? అచలా చిట్ ఫండ్ లో చిట్టి వేసిన పాపానికి పెట్రోల్ దాడికి గురి అయిన రాజు హన్మకొండ లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు రాజు మరణం తో ఆయన కుటుంబం రోడ్డున పడింది ఎలాంటి సంఘటనలు జిల్లాలో అనేకం జరుగుతున్నాయి కొన్ని సంఘటనలు రికార్డు అవుతున్న మరెన్నో సంఘటనలు రికార్డు కాకుండానే కనుమారుగౌతున్నాయి .

## కౌషిక్ రెడ్డికి షాక్....

**నవ తరంగాలు, హైదరాబాద్:** హుజురాబాద్ టికెట్ ఆశించి టీఆర్ఎస్ పార్టీలో చేరిన కౌషిక్ రెడ్డికి ఆ పార్టీ అధినేత కేసీఆర్ ఎమ్మెల్సీ పదవిని ఆఫర్ చేశారు.గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారు.కౌషిక్ రెడ్డిని ఎమ్మెల్సీ పదవికి సిఫార్సు చేస్తూ గవర్నర్‌కు ఫైల్ కూడా పంపించారు. అయితే గవర్నర్ తమిళి సై ఆ ఫైల్‌ను హోల్డ్‌లో పెట్టారు.తాజాగా ఆ ఫైల్ గురించి గవర్నర్ తమిళి సై మౌనం వీడారు.



రాజ్‌భవన్‌లో బుధవారం మీడియాతో మాట్లాడిన గవర్నర్....కౌషిక్ రెడ్డిని ఎమ్మెల్సీ పదవికి సిఫార్సు చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.సామాజిక సేవకులకు,ఇతర రంగాల్లో విశేష కృషి చేసిన వారినే ఎమ్మెల్సీకి నామినేట్ చేయడం సరైనదని గవర్నర్ అభిప్రాయపడ్డారు.

## ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నాం

**హైదరాబాద్:** ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని వైఎస్సార్‌టీపీ అధినేత్రి షర్మిల పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ వైఎస్సార్ కల అని ఆమె తెలిపారు. మంద కృష్ణ పోరాటానికి వైఎస్సార్‌టీపీ పూర్తి మద్దతు ఇస్తుందని వెల్లడించారు. ఇప్పటివరకే ఎస్సీ వర్గీకరణ జరిగి ఉండాలని.. కానీ పాలకుల నిర్లక్ష్యంతో అది జరగలేదని షర్మిల పేర్కొన్నారు.





## ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ది బహుజన వాదామా...! లేక విభజన వాదమా..?

**పిల్లి సుధాకర్ రాష్ట్ర అధ్యక్షులు ,తెలంగాణ మాలమహానాడు**

మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా లో జరిగిన మాలమహానాడు సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మాట్లాడుతూ న్యాయమైన వాటా అంటూ మాట్లాడిన ప్రవీణ్ సార్ మాటలు బీఎస్పీ కి విరుద్దమైనపుడు తాను బహుజన వాదం వైపా...? లేక విభజన వాదమా వైపా...! తేల్చి చెప్పాలని కోరారు.ప్రవీణ్ సార్ మాటలు కులాల మధ్య అనైక్యత కు దారి తిసేపరిస్థులు ఉన్నాయని ఆయన అన్నారు. వైఎస్ షర్మిల రాజ్యాంగం చదివితే మంచిదనీ దేశంలో ఉన్న దళితు లను విడగొట్టి దళితులకు రాజకీయ అధికారం

వివరాలు2లో


నవ తరంగాలు WWW.NAVATARANGALU.COM

E-Paper · Magazine edition · 9 Sept 2026 · Page 1 · Old

Downloaded 14 Oct 2026, 7:16 AM IST